వాడివేడిగా గ్రామసభలు

- పథకాలపై అధికారుల నిలదీతలు
- అనర్హులకు మంజూరుచేశారంటూ మండిపడ్డ గ్రామస్తులు

బాన్సువాడ రూరల్/నస్రుల్లాబాద్/గాంధారి/లింగంపేట/పెద్దకొడప్‌గల్/మాచారెడ్డి, జనవరి 21 : రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం జిల్లాలో మంగళవారం ప్రారంభించిన గ్రామసభలు రసాభాసగా మారాయి. పలు గ్రామాల్లో వాడివేడిగా కొనసాగాయి. బాన్సువాడ మండలం జక్కల్‌దాని తండా, ఇబ్రహీంపేట్ తండా గ్రామ పంచాయతీల ఆవరణలో నిర్వహించిన గ్రామసభల్లో రేషన్‌కార్డు కోసం అధికారులను గ్రామస్తులు నిలదీశారు. పథకాల్లో తమకు న్యాయం చేయాలని అధికారులకు దరఖాస్తులు అందించారు. జక్కల్‌దాని తండా గ్రామసభలో సబ్ కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, ఇబ్రహీంపేట్ తండాగ్రామ సభలో మండల ప్రత్యేక అధికారి, డీఈవో రాజు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్ మండలం బొమ్మన్‌దేవ్ పల్లి గ్రామంలో అర్హులకు రేషన్ కార్డులు ఇవ్వలేదని, అనర్హులకు ఇచ్చారని గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గాంధారిలో నిర్వహించిన గ్రామ సభలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు రాలేదని, అనర్హుల పేర్లు ఇండ్ల జాబితాలో వచ్చాయని పలువురు గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరారంలో ఆత్మీయభరోసా పథకంలో అనర్హుల పేర్లు వచ్చాయని మండిపడ్డారు. గ్రామంలో వెయ్యి మంది ఉపాధి పనులకు హాజరైతే, 16 మంది పేర్లు మాత్రమే వచ్చాయని, వీరంత అనర్హులని, వీరి పేర్లు తొలగించాలని గ్రామస్తులు అధికారులకు సూచించారు. పెద్ద కొడప్‌గల్ మండలంలోని బేగంపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు అర్హులకు కాకుండా అనర్హులకు ఎలా మంజూరు చేస్తారని అధికారులను గ్రామ ప్రజలు నిలదీశారు. అనర్హులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పంచాయతీ కార్యదర్శి ప్రజాపాలన, ఇందిరమ్మ సర్వేను ఇష్టం వచ్చినట్లు చేశారని, దీనికి ఉన్నతాధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.

ఆలస్యంగా గ్రామసభలు

సమయానికి నిర్వహించాల్సిన గ్రామ సభలు అధికారులు ఆలస్యంగా నిర్వహిస్తున్నారు. మాచారెడ్డిలో మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించాల్సిన ప్రజాపాలన గ్రామసభ ను 40 నిమిషాలు ఆలస్యంగా నిర్వహించారు. డీపీవో శ్రీనివాస్ రావు, కామారెడ్డి ఆర్డీవో నరేందర్‌రెడ్డి, ఎంపీవో నాగరాజులు ఆలస్యంగా వచ్చారు. గ్రామ పంచాయతీ ఎదుట అర్హుల జాబితా ఇంగ్లిష్ లో ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. ఒక రోజు మందు జాబితాను ప్రదర్శిస్తే ఇబ్బందిగా ఉండేది కాదని గ్రామసభలో మండి పడ్డారు. రూ.4 వేలు పెన్షన్ ఎప్పుడు ఇస్తారని అధికారులను నిలదీశారు.

బేగంపూర్ గ్రామసభలో అధికారులకు నిలదీస్తున్న గ్రామస్తులు

గ్రామ సభలను పరిశీలించిన కలెక్టర్

బీబీపేట్(దోమకొండ)/భిక్కనూరు, జనవరి 21 : దోమకొండ మండలం లింగుపల్లి, భిక్కనూరు మండలం భాగిర్తిపల్లిలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ పాల్గొన్ని కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సాగుకు యోగ్యంగా ఉన్న భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందన్నారు. భూమిలేని పేదలు ఉపాధి హామీ జాబ్ కార్డు ఉండి 2023-24లో కనీసం 20 రోజులు పనిచేసిన వారికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద లబ్ధి పొందవచ్చని తెలిపారు.

అర్హులందరికీ పథకాల వర్తింపు : అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

లింగంపేట/ఎల్లారెడ్డి రూరల్/రామారెడ్డి, జనవరి21: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మండలంలోని మెంగారంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాలు అన్ని మహిళల పేర్లపై అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎల్లారెడ్డి మండలంలోని బ్రాహ్మణపల్లి, పట్టణంలోని 8వ వార్డులో నిర్వహించిన సభల్లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రామారెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన సభల్లో ప్రజాపాలన కౌంటర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించారు.

వార్డులు, గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ

బాన్సువాడ టౌన్/రాజంపేట్/బీబీపేట్/ నిజాంసాగర్/బిచ్కుంద, జనవరి 21 : బాన్సువాడలోని డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఏర్పాటు చేసిన వార్డు సభలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, సబ్ కలెక్టర్ కిరణ్మయి, తహసీల్దార్ వరప్రసాద్ పాల్గొన్నారు. రాజంపేట మండలంలోని అన్నారం, ఆర్గొండ, బస్వన్నపల్లి, సిద్దాపూర్, ఎల్లారెడ్డిపల్లి తండా, శివాయిపల్లి, తలమడ్ల గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస, ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తుల వివరాలను గ్రామ సభలో చదివి వినిపించారు. కొంత మంది పేర్లు రాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. బీబీపేట మండలంలో గ్రామ సభలు ఏర్పాటు చేశారు. నిజాంసాగర్ మండలం వెల్గనూర్‌లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్య అతిథిగా సబ్ కలెక్టర్ కిరణ్మయి హాజరయ్యారు. బిచ్కుంద మండలంలోని చిన్నగుల్లా గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు.

ఫత్లాపూర్ గ్రామసభలో గందరగోళం

కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం

రేషన్ కార్డు జాబితాలో పేర్లు రాకపోవడంతో పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

బిచ్కుంద, జనవరి 21 : మండలంలోని ఫత్లాపూర్‌లో నిర్వహించిన గ్రామ సభలో గందరగోళం చోటుచేసుకున్నది. పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ సురేశ్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడానికి ఇది గ్రామ సభనా లేక అధికారుల మీటింగా అంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేశారు. దీంతో గ్రామ సభను పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేశారు. పథకాల్లో అర్హులైన వారి పేర్లు లేకపోవడంతో అధికారులను నిలదీశారు. రేషన్ కార్డుల కోసం 2016లో నమోదు చేసుకున్న వారి పేర్లు మాత్రమే జాబితాలో వచ్చాయని, గత నెలలో ప్రజాపాలన సర్వే, కులగణన సర్వేలో నమోదు చేసుకున్న వారి పేర్లు రాలేవని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు, రైతు భరోసా కావాలంటూ అధికారులను నిలదీశారు. దీంతో కాంగ్రెస్‌కు చెందిన ఓ నాయకుడు కలుగచేసుకోవడంతో ఆ పార్టీ నాయకులకు, బీఆర్ఎస్ నాయకుల మధ్య కొద్దిసేపు వాగ్వాదం చోటుచేసుకున్నది. ఒకరికొకరు దూషించుకోవడంతో గందరగోళం చోటుచేసుకున్నది. ఇంతలో గ్రామసభ పూర్తయ్యిందంటూ తహసీల్దార్ వెళ్లిపోవడంతో ఆయన తీరుపై గ్రామస్తులు మండిపడ్డారు. సమస్యను పరిష్కరించేవరకు వెళ్లొద్దంటూ అడ్డుకున్నారు. అనంతరం తహసీల్దార్ తిరిగి వచ్చి జాబితాలో పేర్లు రానివారు దరఖాస్తులు ఇవ్వాలని కోరడంతో గ్రామస్తులు శాంతించారు.

అందుబాటులో లేని వ్యవసాయ విస్తరణ అధికారి

గ్రామానికి చెందిన వ్యవసాయ విస్తరణ అధికారి సాయి కిశోర్ అందుబాటులో ఉండడం లేదని, సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించడం లేదంటూ నిలదీశారు.

లింగుపల్లిలో గ్రామసభను పరిశీలిస్తున్న కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

మాచారెడ్డిలో గ్రామస్తులతో మాట్లాడుతున్న కామారెడ్డి ఆర్డీవో నరేందర్‌రెడ్డి

రాజంపేటలో గ్రామస్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

ఉన్నత లక్ష్యాలను సాధించడానికి కష్టపడాలి

పాల్గొన్న విద్యార్థులు

కామారెడ్డి, జనవరి 21 : జిల్లా కేంద్రంలోని కళాభారతి ఆడిటోరియంలో డిగ్రీ, పీజీ చదువుతున్న విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద ఆధ్వర్యంలో ఇంపాక్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంపాక్ట్ ఫౌండర్ గంపనాగేశ్వర్ రావు, పక్తలు ప్రదీప్, శ్రీపాదరావు, బాలలత, వేణుకళ్యాణ్ మాట్లాడారు. జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి కష్టపడాలని అన్నారు. కష్టాలతోనే ప్రతి ఒక్కరి జీవితం ప్రారంభం అవుతుందన్నారు. ఆ కష్టాలను తొలగించుకోవడానికి మార్గాలను అన్వేషించుకోవాలని సూచించారు. విద్యా విధానంలో మార్పులు రావాల్సిన అవసరం ఉందని, జీవితానికి అవసరమైన పాఠాలు నేర్పించాలని అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ డిపార్ట్‌మెంట్ ఎస్పీ కృష్ణచైతన్య, లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద అధ్యక్షుడు చిలువేరి మారుతి, ప్రోగ్రాం కో చైర్మన్ ఉప్పల హరిధర్, కైలాస్ భూపేశ్, ఇంపాక్ట్ రీజియన్ అధ్యక్షుడు నక్క నవీన్, క్లబ్ కార్యదర్శి కృష్ణ హరి, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు, ఆర్కే కళాశాల సీఈవో జైపాల్ రెడ్డి, సాందీపని కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్‌రెడ్డి, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'మోసాల బారిన పడకండి'

కామారెడ్డి, జనవరి 21 : మల్టీ లెవల్ మార్కెటింగ్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సింధూశర్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తులు, హెర్బల్, హెల్త్‌కేర్, ఇతర గృహోపకరణల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని తెలిపారు. గొలుసుకట్టుగా అమాయకులకు వల వేసి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామనే రకరకాల మాయ మాటలతో ఆఫర్లు పెట్టే వారిని నమ్మవద్దని సూచించారు. ముందుగా తక్కువ మందికి లాభాలు చూపించి మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు. ఫేస్‌బుక్, వాట్సాప్, టెలిగ్రాం, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ మెయిల్, ఫోన్ కాల్ ద్వారా మీ దృష్టిని ఆకర్షించే వాటికి లొంగొద్దని సూచించారు. మోసపోయిన వారు 1930 టోల్ ఫ్రీ నంబర్‌కుగాని www.cybercrime.gov.in ద్వారా సమీప పోలీసు స్టేషన్‌లో వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచించారు. సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంతే త్వరగా కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని సూచించారు.

కుటుంబ కలహాలతో ఒకరి ఆత్మహత్య

రామారెడ్డి, జనవరి 21: సదాశివనగర్ మండల కేంద్రానికి చెందిన జూకంటి ప్రభాకర్‌రెడ్డి (55) ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రంజిత్ మంగళవారం తెలిపారు. కుటుంబ కలహాల కారణంగా సోమవారం తన ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని పేర్కొన్నారు. మృతుడి భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఉద్యోగ అవకాశాలు

T&R INFRA PRIVATE LIMITED

భిక్కనూర్ టోల్‌ప్లాజా లో పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. విద్యా ర్హత : ఇంటర్ పాస్ ఆపై చదువు. వయస్సు 40 సం॥రాల లోపు గలవారు పురుషులు కావలెను. ఈ క్రింది సెల్ నెంబర్లకు సంప్రదించగలరు.

9177356368, 8309022114

నియోజకవర్గ అభివృద్ధికి కృషి

ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు

డోంగ్లిలో కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

మద్నూర్/బిచ్కుంద, జనవరి 25: జుక్కల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు తెలిపారు. మంగళవారం ఉమ్మడి మండలంలోని లచ్చన్, సిర్పూర్, ధోతి, మల్లాపూర్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. డోంగ్లి లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ధోతిలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ ఈ నెల 26 నుంచి ప్రభుత్వం అమలుచేయనున్న సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

సరక్షిత గమ్యం కోసం రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. బిచ్కుంద మండల కేంద్రంలో మంగళవారం రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేహాజరై మాట్లాడారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి, సురక్షితంగా గమ్యస్థానాలకు చేరాలన్నారు. అనంతరం జిల్లా రవాణా శాఖ అధికారి శీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. వాహనదారులు కచ్చితంగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని సూచించారు. కారులో సీటు బెల్టు ధరించాలన్నారు. రోడ్డు నియమాలు, రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రాధాన్యంపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఏఎంవీఐ కవిత, సీఐ జగడం నరేశ్, రవాణా, పోలీసు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంలో ఎలాంటి నష్టం జరగలేదు

జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారిణి జ్యోతి

నాగిరెడ్డిపేట, జనవరి 21: మాల్తుమ్మెద ఉద్యాన వన క్షేత్రంలో సోమవారం సాయంత్రం జరిగిన అగ్నిప్రమాదంలో ఎలాంటి ఆస్తినష్టం జరగలేదని జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారిణి జ్యోతి వెల్లడించారు. మంగళవారం ఆమె క్షేత్రాన్ని సందర్శించారు. అగ్నిప్రమాదంలో కాలిపోయిన మామిడి, జామ తోటలను పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడారు. ఉద్యాన వన క్షేత్రానికి బయట ప్రాంతం నుంచి మంటల వల్ల అగ్నిప్రమాదం చోటుచేసుకున్నట్లు తెలిపారు. క్షేత్రంలోని మామిడి, జామ చెట్లు మంటలకు పాక్షికంగా దెబ్బతిన్నాయన్నారు. ఎలాంటి ఆర్థిక నష్టం జరగలేదని తెలిపారు. క్షేత్రంలో గడ్డి పెరగడం, అధికారులు అందుబాటులో లేకపోవడం ప్రమాదానికి కారణమని ఆమె దృష్టికి తీసుకెళ్లగా, ఏడాది కాలంగా నిధులు రాలేదన్నారు. క్షేత్రం నిర్వహణ కష్టంగా మారిందని తెలిపారు. కనీసం గడ్డిని తొలగించేందుకు సైతం డబ్బులు లేవన్నారు. దీంతో క్షేత్రంలోని ట్రాక్టర్లను సైతం హైదరాబాద్ తరలించినట్లు చెప్పారు. క్షేత్రంలోని భూమిలో లవణం(ఉప్పు) శాతం ఎక్కువగా ఉండడంతో మేలు రకమైన పండ్ల తోటలు ఎండిపోయినట్లు తెలిపారు. నిధులు, సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు.

కాలిపోయిన మామిడి చెట్లను పరిశీలిస్తున్న జిల్లా హార్టికల్చర్ అండ్ సెరికల్చర్ అధికారిణి జ్యోతి

మెనూ ప్రకారం భోజనం అందించాలి

ఎల్లారెడ్డి మోడల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న మండల విద్యాధికారి వెంకటేశం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 21: ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాన్ని అందించాలని ఎంఈవో వెంకటేశం సూచించారు. మంగళవారం ఎల్లారెడ్డి పట్టణంలోని మోడల్‌స్కూల్‌తోపాటు సోమార్‌పేట్, మౌలాన్‌ఖేడ్ ప్రాథమిక పాఠశాల్లో మధ్యాహ్న భోజనాన్ని ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజనం గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

రామారెడ్డి, జనవరి 21: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో ఇటీవల వివేకానంద జయంతిని పురస్కరించుకొని నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ప్రథమస్థానంలో కే.రాఘవి (మొదటి సంవత్సరం), ద్వితీయస్థానంలో షాగుప్తా (ద్వితీయ సంవత్సరం) నిలవగా, నగదుతో పాటు వివేకానంద సాహిత్యాన్ని మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు బండి ప్రవీణ్, లచ్చనోల్ల నవీన్, సౌడం నవీన్, లెక్చరర్ వెంకటప్రసాద్ పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో బడిబయటి పిల్లల గుర్తింపు

నిజాంసాగర్, జనవరి 21 : మండలంలో చేపట్టిన బడి బయటి పిల్లల సర్వేను ఎంఈవో వై. తిరుపతి రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం మంగ్లూ ర్ పరిధిలోని ఇటుక బట్టీల్లో పని చేస్తున్న కార్మికుల పిల్లలను గుర్తించినట్లు చెప్పారు. ఇప్పటివరకు మండలంలోని రెండు కాంప్లెక్స్‌ల పరిధిలో 21 మంది బడి బయటి పిల్లలను గుర్తించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ హెచ్ఎస్ అచ్చంపేట కాంప్లెక్స్ సీఆర్‌పీ బి. శ్రీధర్ కుమార్, మంగ్లూర్ పాఠశాల హెచ్ఎం యశ్వంత్ పాల్గొన్నారు.

లింగంపేట మండలంలో..

లింగంపేట, జనవరి21: మండలంలోని పోతాయిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో ఇద్దరు బడిబయటి పిల్లలను గుర్తించినట్లు ఎంఈవో షౌకత్ అలీ మంగళవారం తెలిపారు. ఇద్దరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. బడిబయటి పిల్లల గుర్తింపు కోసం గ్రామాల్లో సర్వే చేపట్టినట్లు తెలిపారు. సర్వేలో ఆయా గ్రామాల సీఆర్‌పీలు విజయ్, గంగాధర్ పాల్గొన్నారు.

ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

గాంధారి, జనవరి 21: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సురేశ్ చంద్రసిర్వి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో బాలికలు-30, బాలురు 30 సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఫిబ్రవరి 16లోపు http://tsemrs. telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థిని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేస్తున్న ఎంఈవో, ఉపాధ్యాయ బృందం

విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సాయం

ఎల్లారెడ్డి రూరల్, జనవరి 21: ఎల్లారెడ్డి పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ (బాలికల)లో తొమ్మిదో తరగతి చదువుతున్న అవుసుల భవానీ అనే విద్యార్థిని ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి ఎంఈవో వెంకటేశం, ఉపాధ్యాయ బృందం చేయూతనిచ్చింది. అంత్యక్రియల కోసం అప్పటికప్పుడు రూ.5వేలు ఇవ్వగా, మంగళవారం మరో రూ. 5వేలు అందజేశారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం వితరణ

విద్యార్థులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేస్తున్న సలీం

పెద్ద కొడప్‌గల్, జనవరి 21: మండలంలోని కాటేపల్లి జడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కాస్లాబాద్ గ్రామానికి చెందిన సలీం మంగళవారం స్పోర్ట్స్ యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రవీణ్‌కుమార్, నాయకులు మల్లప్ప పటేల్, మొగులాగౌడ్, హెచ్ఎం బాలరాజు, టీచర్లు పాల్గొన్నారు.

ప్రాథమిక దవాఖాన సందర్శన

దవాఖాన వద్ద జాతీయ వైద్యారోగ్యశాఖ బృందం సభ్యులు

రామారెడ్డి, జనవరి 21: రామారెడ్డి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక దవాఖానను జాతీయ వైద్యారోగ్యశాఖ బృందం సభ్యులు శ్రీనివాస్, హరిదత్తు మంగళవారం సందర్శించారు. అనంతరం గోకుల్‌తండాలో గతంలో మలేరియా, డెంగ్యూ వ్యాధుల బారిన పడిన వారి నివాసాలను పరిశీలించారు. వారి వెంట జిల్లా మలేరియా సిబ్బంది శ్రీనివాస్, హెచ్ఈ సంజూజార్జ్, టెక్నిషియన్ పవన్, ఏఎన్ఎంలు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే జాజాల పరామర్శ

లింగంపేట, జనవరి 21: మండలంలోని ఎక్కపల్లి తండా మాజీ ఎంపీటీసీ విఠల్, ఐలాపూర్ గ్రామానికి చెందిన మన్నె శ్రీనివాస్ కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల వీరి కుటుంబ సభ్యులు అనారోగ్యంతో మృతి చెందారు. జాజాల వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్, లింగంపేట పట్టణ అధ్యక్షుడు పోకల సాయిరాం, సహకార సంఘం డైరెక్టర్ నర్సింహులు, నాయకులు గుండ బాలకిషన్, పరంధాములు, రాజశేఖర్‌రెడ్డి, గండిగారి వెంకటి, నెల్లూరి గంగారాం, పోకల మల్లయ్య, సంపత్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, రూప్‌సింగ్, కిరణ్, మహిపాల్‌రెడ్డి, పర్వయ్య, నవీన్, సాకలి రమేశ్, అశోక్‌రెడ్డి, రాజేశ్వర్, బండి నర్సింహులు, సందీప్, గన్నూనాయక్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజాల

భూముల వేలము ప్రకటన

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., : లింగంపేట్, మం॥లింగంపేట్, జి॥కామారెడ్డి (యస్.సి.డి.ఆర్ / ఆఫీసర్ ఆన్‌స్పెషల్ డ్యూటీ ఎన్.డి.సి.సి. బ్యాంక్ లి., నిజామాబాద్ వారి ఉత్తర్వులననుసరించి)

ఇందుమూలముగా తెలియపరుచునది ఏమనగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి., లింగంపేట్, మం॥ లింగంపేట్, జి॥ కామారెడ్డినకు బాకీ పడిన సొమ్ము మొత్తమును రాబట్టుటకు గాను ఈ దిగువ తెలిపిన తనఖా చేయబడిన భూములను తెలంగాణ సహకార సంఘాల చట్టంలోని రూలు 52 ప్రకారము బహిరంగ వేలము ద్వారా విక్రయించుటకు నిర్ణయించనైనది. కావున సదరు వేలములో పాల్గొనుటకు ఆసక్తిగలవారు ఈ దిగువ తెలుపబడిన షరతులు మరియు నిబంధనలకు లోబడి పాల్గొనగలరు.

బాకీదారుని /తనఖాదారుని తండ్రి / భర్త పేరు	అమ్మబడు తనఖా వ్యవసాయ భూమి వివరాలు			వేలము తేది సమయం స్థలం	ఇ.పి.నెం.బాకీ బడిన సొమ్ము	వేలము నందు పాల్గొనుటకు ధరావత్తు సొమ్ము
	సర్వే నెం.	విస్తీర్ణం (ఎ. గుంట)	శివారు			
శ్రీ కొల్మి కృష్ణమూర్తి (బాకీదారు) తండ్రి: కాంతం గ్రా॥ భవానిపేట్ మం॥ లింగంపేట్, జి॥ కామారెడ్డి	91/B	0.2100	జల్దిపల్లి	తేది: 22.01.2025 బుధవారము మ॥ 2-00 గం॥లకు జల్దిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో	ఇ.పి.నెం. 43/LT/2020-21 రూ॥ 9,43,323/- అదనంగా (+) వడ్డీ (+) అపరాధపు వడ్డీ (+) తదుపరి కిస్తులు ఉన్నచో వడ్డీతో సహా (+) జప్తు ఖర్చులు (+) ఇతర ఖర్చులు	రూ॥ 10,000/-
	91/D	0.1200				
	91/E	0.1200				
	91/F	0.1200				
	91/G	0.1200				
	91/H	0.1300				

షరతులు మరియు నిబంధనలు

1. పైన తెలుపబడిన తనఖా చేయబడిన భూములని వేలము వేయుటకు అమ్మకపు అధికారికి పూర్తి అధికారము గలదు.
2. వేలము బహిరంగముగా జరుపబడును.
3. ప్రకటనలో తెలిపిన బాకీదారుని ఆస్తి ఏకమొత్తములో వేలము వేయుటకు సేల్ ఆఫీసర్ గారికి అధికారము కలదు.
4.వేలము సమయమునకు ముందుగా బకాయిదారులు గాని అతని ప్రతినిధి గాని బాకీ పడిన సొమ్ము చెల్లించిన యెడల వేలము వాయిదా వేయబడును లేదా రద్దు చేయబడును.
5.వేలము నందు పాల్గొనుటకు ఆసక్తి గలవారు ధరావత్తు సొమ్మును ముందుగా అమ్మకపు అధికారికి గాని సంఘ కార్యదర్శికి గాని డిడి లేదా నగదు రూపేణా స్వయంగా లేదా ప్రతినిధి ద్వారా చెల్లించి రశీదు పొందగలరు. సదరు వేలము వాయిదా బడిన లేదా రద్దు అయినచో సదరు వ్యక్తి ఏ కారణముచేనైనా వేలములో పాల్గొనుటకు ఇష్టపడని యెడల ఇ